నవతెలంగాణ 1
కరీంనగర్
మంగళవారం 04 జులై 2023

వెల్లువలా ప్రజా'వాణి'



- వస్తున్న అర్జీల్లో భూసంబంధిత సమస్యలే ఎక్కువ
- ఎడతెగని సాదాబైనామా లొల్లి.. వచ్చే అర్జీల్లో ఇవే ఎక్కువ..
- పెద్దపల్లి జిల్లాలోనే అత్యధికంగా దరఖాస్తులు
- సోమవారం గృహలక్ష్మిపథకానికీ వస్తున్న దరఖాస్తులు
- పెద్దపల్లి జిల్లాలో ప్రయివేటు స్కూల్‌పై ఓ వ్యక్తి ఫిర్యాదు
- అధిక ఫీజులు, పుస్తకాలు ఎక్కువ రేటుకు అమ్ముతున్నారని లేఖ

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని ఆయా కలెక్టరేట్లలో ప్రతిసోమవారమూ నిర్వహిస్తున్న ప్రజావాణికి ప్రజాసమస్యలు ఎడతెగకుండా వస్తున్నాయి. వచ్చిన వాటిలో కొన్ని అక్కడిక్కడే పరిష్కారం లభిస్తున్నా.. మెజార్టీ అర్జీలు పరిష్కారం కావడం లేదు. దీంతో వచ్చిన దరఖాస్తుదారులు ఎదురుచూసీచూసీ మళ్లీ అర్జీలు పెడుతున్నారు. అందులో ఎక్కువగా భూసంబంధిత సమస్యలపైనే వస్తున్నాయి. ధరణిలో పేరు చూపించకపోవడం, సర్వేనెంబర్ల తప్పులు, భూకొలతల్లో ఎక్కువ, తక్కువలు సహా సాదాబైనామాల దరఖాస్తులు వస్తున్నాయి. అయితే సాదాబైనామా పరిష్కారానికి ప్రస్తుతం చట్టబద్ధమైన దారిలేకపోవడంతో వేల సంఖ్యలో పెండింగ్‌లో ఉంటున్నాయి. అందులోనూ పెద్దపల్లి జిల్లాలోనే అధికంగా ఉన్నాయి. మరోవైపు ప్రయివేటు పాఠశాలల్లో ఎక్కువ ధరలకు పుస్తకాలు, నోట్‌బుక్కులు అమ్ముతున్నారని పెద్దపల్లి జిల్లాలో ఫిర్యాదు వచ్చింది. సత్వర చర్యలకు విద్యాశాఖకు ఆదేశాలిచ్చినా ఉమ్మడి జిల్లా అంతటా ఇదే పరిస్థితి నెలకొనడం గమనార్హం.

సోమవారం వెల్లువలా దరఖాస్తులు..

పెద్దపల్లి జిల్లా ప్రజావాణికి సోమవారం మొత్తం72 అర్జీలు వచ్చాయి ఇందులో రెవెన్యూ -39, కాగా మిగతా 33 అర్జీలు వివిధ శాఖలకు వచ్చాయి. సిరిసిల్ల జిల్లాలో సోమవారం జరిగిన ప్రజావాణిలో భూమి సమస్యలపై 24, మున్సిపల్ 16, ఇతర శాఖలు కలిపి మొత్తం 56 దరఖాస్తులు వచ్చాయి. కొన్నింటిని సత్వరమే పరిష్కరించారు. మొత్తంగా వచ్చిన అర్జీల్లో రెవెన్యూ 24, మున్సిపల్ సిరిసిల్ల - 7, డీపీఓ -5, తంగళ్లపల్లి, ముస్తాబాద్ ఎంపీడీఓలకు, సిరిసిల్లఎస్పీ, సర్వేడిపార్ట్‌మెంట్‌కు ఒక్కొక్క అర్జీ, గంభీరావుపేట ఎంపీడీఓకు 5, సిరిసిల్ల టీపీఓకు 9, డీసీహెచ్ఎస్‌కు 2 దరఖాస్తులు వచ్చాయి. కరీంనగర్ జిల్లాలో సోమవారంనిర్వహించిన ప్రజావాణికి 187 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ 4, డిఈఓ 6, డిపిఓ 7 ,మున్సిపల్ కార్పొరేషన్ కు 20, తహశీల్దార్ కొత్తపల్లికి 9, తహసీల్దార్ కరీంనగర్ రూరల్ 11, తహశీల్దార్ చిగురుమామిడి 11, వారధి 11 ఫిర్యాదులు వచ్చాయి. మిగిలిన శాఖలన్నింటికి కలిసి 108 ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ గరిమాఅగర్వాల్ స్వీకరించారు. జగిత్యాల జిల్లాలో కూడా భూ సంబంధం, ఉపాధి, పింఛన్లు , తదితర అంశాలపై దరఖాస్తులు వచ్చాయి. మొత్తం 22 అర్జీలు రాగా ఇందులో భూసంబంధిత సమస్యలపైనే ఎక్కువగా ఉన్నాయి.

ఎడతెగని సాదాబైనామా లొల్లి..
వచ్చే అర్జీల్లో ఇవే ఎక్కువ..

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పెద్దపల్లిలోనే సాదాబైనామా విషయంలో ఎక్కువగా అర్జీలు వస్తున్నాయి. ఇప్పటి వరకు ఆయా జిల్లాల్లో పరిశీలిస్తే పెద్దపల్లి జిల్లాలో 35,550, కరీంనగర్ జిల్లాలో 26,871, రాజన్నసిరిసిల్ల జిల్లాలో 15,056, జగిత్యాల జిల్లాలో 35,010 దరఖాస్తులు వచ్చి పరిష్కారానికి నోచుకోవడం లేదు. సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారానికి అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. కొత్త భూరికార్డుల హక్కులు(ఆర్ఓఆర్‌)) చట్టంలో సాదాబైనామాల క్రమబద్దీకరణకు అవకాశం లేదు. దీంతో 1971 ఆర్ఓఆర్ చట్టంలోని క్లాజ్‌లను చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేయాల్సి ఉంది. గతంలో మంత్రి మండలి ఉపసంఘం పలుమార్లు భేటీ అయినా క్రమబద్దీకరణ సమస్య కొలిక్కి రాలేదు. ధరణి పోర్టల్‌లో అమ్మిన రైతుల పేర్లు చూపెడుతుండటంతో కొనుగోలు చేసిన రైతులకు ఇబ్బందిగా మారింది.

రైతుబంధు, రైతుబీమా పథకాలు విక్రేతలకే వర్తిస్తున్నాయి. భూమిసాగు చేసుకుంటూ ప్రతిఫలం పొందుతున్నా.. సాదాబైనామా బాధితులకు ఎదురుచూపులు తప్పడం లేదు. హక్కు పత్రాల కోసం వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. పలుమార్లు ప్రజవాణిల్లోనూ దరఖాస్తులు ఇస్తున్నారు.

నిబంధనలమేరకు అర్జీల పరిష్కారం
-షేక్ యాస్మిన్ బాషా, జగిత్యాల జిల్లా కలెక్టర్



అర్జీదారుల సమస్యలను పరిశీలించి నిబంధనల మేరకు పరిష్కరిస్తున్నాం. సమస్యను పరిశీలించి సాధ్యాసాధ్యాల మేరకు చర్యలు తీసుకుంటు న్నాం. ప్రజల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కరించేందుకు ప్రజావాణి వేదికను ప్రజలు వినియోగించుకోవాలి.

పెద్దపల్లి మండలం కాసులపల్లి గ్రామానికి చెందిన బి.మల్లమ్మ తమకు గహలక్ష్మి పథకం కింద ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా కలెక్టరేట్ ఈ-విభాగం సూపరింటెండెంట్‌కు రాస్తూ విచారణ చేపట్టి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఇదే జిల్లాకు చెందిన శ్రీరాంపూర్ మండలానికి చెందిన నూనెటి వెంకట్ శ్రీరాంపూర్ ప్రయివేటు పాఠశాలలో ఇష్టానుసారంగా దోపిడీ చేస్తున్నారని, పాఠ్యపుస్తకాలు ధరలు పెంచడమే కాకుండా నోటుబుక్స్‌ను సైతం చెప్పిన చోట కొనాలని ఒత్తిడి చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. అది స్థానిక కావేరి బుక్‌స్టాల్‌లో అధిక ధరలకు అమ్ముతున్నారని, వీరిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు ఇచ్చారు. ఈ ఫిర్యాదుపై జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ విచారణ చేపట్టి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.

పేదింటి పిల్లలకు ప్రయివేటు విద్య

- బెస్ట్‌అవైలబుల్ స్కూల్స్ ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం
- షెడ్యూల్డ్ కులాల పిల్లలకు ఒకటి, ఐదో తరగతుల్లో చేరేందుకు అవకాశం
- ఐదో తరగతి పిల్లలకు మాత్రమే హాస్టల్ సదుపాయం
- ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో 564మంది విద్యార్థులకు అవకాశం
- ఒకటో తరగతికి 277, ఐదో తరగతికి 287సీట్ల కేటాయింపు
- గ్రామీణ ప్రాంతంలో రూ. 1.5లక్షలు...
- పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల ఆదాయంలోపువారే అర్హులు

నవతెలంగాణ - కరీంనగర్ ప్రాంతీయ ప్రతినిధి

పేదింటి పిల్లలకు బెస్ట్ అవైలబుల్ స్కూళ్ల కింద ఎంపికైన ప్రయివేటు పాఠశాలల్లో ప్రవేశాలను ప్రభుత్వం ప్రతియేటా కల్పిస్తోంది. ఈ నేపథ్యంలో 2023-24విద్యాసంవత్సరానికి కూడా ప్రవేశాలకు దరఖాస్తులు కోరింది. సోమవారం ఉమ్మడి జిల్లాలోని నాలుగు జిల్లాల నుంచి నోటిఫికేషన్లు జారీ చేశారు. ఇందులో ఒకటో తరగతి, ఐదో తరగతుల్లో చేరేవారికి అవకాశం ఉన్నట్టు పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులకు గ్రామీణ ప్రాంతాల్లో రూ. 1.5లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షల ఆదాయం లోపువారికే అర్హులని తెలిపారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో 567 మంది పిల్లలకు అవకాశం కల్పిస్తుండగా ఒకటో తరగతిలో 277, ఐదో తరగతిలో 287సీట్లు కేటాయించారు.

అర్హతలు ఇవే...

●బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో చేరాలనుకునే విద్యార్థుల్లో ముఖ్యంగా వ్యవసాయం, మొదటితరం అక్షరాస్యత కలిగిన ఎస్సీ కుటుంబాల పిల్లలకు 50శాతం, అనాథ పిల్లలకు 20శాతం, జోగిని పిల్లలకు 15శాతం, బండెడ్ లేబర్స్ పిల్లలకు 15శాతం రిజర్వేషన్లు ఆయా సీట్లలో కల్పించారు.
●ఒకటో తరగతిలో చేరే విద్యార్థుల వయసు 2017 జూన్ 1 నుంచి 2018 మే 31 మధ్యన జన్మించిన వారై ఉండాలి. ● కులం, ఆదాయం, అగ్రికల్చర్ లేబర్ (మీసేవ ద్వారా పొందినవి), నివాస, రేషన్‌కార్డు, పుట్టినతేదీ ధ్రువీకరణపత్రం, ఆధార్‌కార్డు సహా ఇతర అనాథ, జోగిని వంటి కేటగిరి వారైతే తహశీల్దార్‌తో ధ్రువీకరణపత్రం జత చేసి జులై 15లోపు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. జులై 20న లాటరీ ద్వారా ఆయా జిల్లాల్లో లాటరీ ద్వారా ఎంపిక చేయనున్నారు. ● ఒక కేటగిరిలో విద్యార్థులు లేనిచో మిగిలిన సీట్లు వేరొక కేటగిరి నుంచి భర్తీ చేయనున్నారు. ● ఐదో తరగతి విద్యార్థులకు మాత్రం వసతి సౌకర్యం ఉంటుంది. ● ముఖ్యంగా ఏ జిల్లాల్లో నివాస ధ్రువీకరణపత్రం ఉంటుందో అదే జిల్లాలో కేటాయించిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లలో సీట్లకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.

2023-24 సంవత్సరానికి సంబంధించి ఆయా జిల్లాలవారీగా 1వ, 5వ తరగతులలో ప్రవేశాలకు కేటాయించిన బెస్ట్ అవైలబుల్ స్కూళ్లు, సీట్ల వివరాలు

జిల్లా	1వ తరగతి	5వ తరగతి	మొత్తం
పెద్దపల్లి	70	73	143
కరీంగర్	86	89	175
సిరిసిల్ల	46	49	95
జగిత్యాల	75	76	151
మొత్తం	**277**	**287**	**564**

మరిన్ని వివరాలకు సంప్రదించాల్సిన ఆయా జిల్లా అధికారుల ఫోన్‌నెంబర్లు

పెద్దపల్లి : 9010136407, 9908261045
రాజన్నసిరిసిల్ల: 9989803582, 9849254363
జగిత్యాల : 6302882400

ఒక కుటుంబం నుంచి ఒకరికే అవకాశం
- నతానియల్, షెడ్యుల్‌కులాల అభివృద్ధిశాఖ ఉపసంచాలకులు

బెస్ట్ అవైలబుల్ స్కూల్ ప్రవేశాలకు ఒక కుటుంబం నుంచి ఒకరికి మాత్రమే అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా50వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2లక్షలలోపు ఆదాయం ఉన్న వారి పిల్లలకు మాత్రమే అర్హులుగా పరిగణిస్తాం. ముఖ్యంగా వ్యవసాయ కూలీలకు ప్రాధాన్యత ఉంటుంది. కేటగిరీల వారీగా లాటరీ ద్వారా ఎంపిక చేస్తాం.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుపై డీఎస్పీ విచారణ

నవతెలంగాణ - వేములవాడ



వేములవాడ పట్టణంలోని చెక్కపెల్లి రోడ్డులో ఉన్న ఓ వ్యవసాయ భూమి వద్ద కొన్నిరోజుల క్రితం జరిగిన గొడవలో దర్ర మోహన్, మామిండ్ల మల్లయ్య, మామిండ్ల వెంకటేశం, మామిండ్ల దేవరాజం అనువారు తనను కులం పేరుతో దూషించారని దేగవత్ లావణ్య అనే మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. ఈ మేరకు సోమవారం వేములవాడ డీఎస్పీ నాగేంద్రచారి క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టారు. ఫిర్యాదురాలితో పాటు ఆరోపణలు ఎదుర్కొంటున్న వారితో మాట్లాడి సంఘటనపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు.

జీపీ కార్మికుల సమ్మె పోస్టర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని సీఐటీయూ జిల్లా కార్యాలయం లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో సోమవారం ఈ నెల 6 నుంచి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు గీట్ల ముకుందరెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీ కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. అనివార్య పరిస్థితిలో రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది కార్మికవర్గం అందరూ జేఏసీగా ఏర్పడి సమ్మెలోకి వెళ్తున్నట్టు చెప్పారు. డిమాండ్ల సాధన కోసం ఈ నెల 6 నుంచి జరిగే సమ్మెను జిల్లాలోని కార్మిక వర్గం అందరు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు గుడికందుల సత్యం, తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మెన్ కొప్పుల శంకర్, నాయకులు రాచర్ల మల్లేశం, ఎడవల్లి సంపత్, వడ్లూరి లక్ష్మీనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

శాతవాహన యూనివర్సిటీ కార్మికుల రిలే దీక్షలు

నవతెలంగాణ - కరీంనగర్

శాతవాహన యూనివర్సిటీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని యూనివర్సిటీ ఎదుట రిలే నిరాహార దీక్షలు చేశారు. ఈ దీక్షలను సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అతి తక్కువ వేతనాలతో ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. యూనివర్సిటీ అపాయింట్మెంట్ లెటర్స్ గుర్తింపు కార్డులు వెంటనే ఇవ్వాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జులై 7న ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో శాతవాహన యూనివర్సిటీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ముల్కల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఇల్లందుల సతీష్, నాయకులు దాసు, రాజేందర్, తిరుపతి, మహేందర్, సాయికుమార్, రితిక్, రజిత, లక్ష్మీ, లచ్చయ్య, రాజు, సందీప్, తదితరులు పాల్గొన్నారు.



జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్



నవతెలంగాణ - కరీంనగర్

ప్రభుత్వ జూని యర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకం అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాంపెల్లి అరవింద్ అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పట్టణం లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల (సైన్స్) గేట్ ఎదుట సోమవారం ప్లేట్స్‌తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రోహిత్, జిల్లా సహాయ కార్యదర్శి అసంపెల్లి వినయ్ సాగర్, నాయకులు నగేష్, కేశవ్, సందేశ్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు.

సబ్జెక్టు టీచర్లు లేక బోధన కరువు

నవతెలంగాణ - జమ్మికుంట

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతుందని నిష్ణాతులైన, అనుభవం గల ఉపాధ్యాయులు ఉన్నారని ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రచారం చేశారు. ప్రతి పాఠశాల లో పనిచేసే ఉపాధ్యాయులు ప్రతి గ్రామంలోని వాడవాడకు తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లోకి అడ్మిషన్లు చేర్చుకోవడానికి ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న తల్లిదండ్రులను మోటివేషన్ చేశారు. అయితే మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 2022 -23 విద్యా సంవత్సరంలో హెచ్‌పిటి ఉపాధ్యాయులు లేక లేకపోవడంతో పలుమార్లు విద్యాశాఖ అధికారులకు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విన్నవించినా ఫలితము లేకుండా పోయింది. హిందీ బోధించే ఉపాధ్యాయుడు లేకపోవడంతో ఆ పాఠశాలలో చదివే హైస్కూల్ విద్యార్థులు తంటాలు పడ్డారు. ఆ సబ్జెక్టుతో సంబంధం లేనటువంటి మిగతా ఉపాధ్యాయులు తమ సబ్జెక్టుతో పాటు అదనంగా హిందీ సబ్జెక్టును బోధించి మమ అనిపించారు. ఈ విద్యా సంవత్సరం కూడా అంటే 2023 -24 విద్యా సంవత్సరంలో కూడా హిందీ సబ్జెక్టు టీచర్ తో పాటు తెలుగు బోధించే టీచర్ కూడా లేకపోవడంతో విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

గత సంవత్సరం నుండి పాఠశాలలో పిఈటి టీచర్ కూడా లేరని కాబట్టి హిందీ, తెలుగు, పిఈడి టిచర్లను వెంటనే నియమించాలని విద్యార్థులు విద్యాశాఖ అధికారులను వేడుకుంటున్నారు. అలాగే 50 మంది హైస్కూల్ విద్యార్థులు ఈ పాఠశాలలో చదువుతున్నారు. అబ్బాయిలకు, ఉపాధ్యాయులకు ఈ పాఠశాల లో మూత్రశాలలు లేక నానా ఇబ్బందులు పడుతున్నారు. నోట్ బుక్స్ కూడా ఇప్పటివరకు విద్యార్థులకు అందలేదని విద్యార్థులు తెలిపారు.

పలుమార్లు విన్నవించినా ఫలితం శూన్యం
- దూడం రాజమల్లు, ప్రధానోపాధ్యాయుడు జెడ్‌పిహెచ్ఎస్ ఆబాది జమ్మికుంట



గత సంవత్సరం నుండి మా పాఠశాలలో హిందీ బోధించే టీచర్ లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడ్డారు. హిందీ బోధించే ఉపాధ్యాయులను నియమిం చాలని పలుమార్లు మండల, జిల్లా విద్యాధికారులకు విన్నవించినా ఫలితం లేదు. ఈ విద్యా సంవత్సరం కూడా హిందీ, తెలుగు, పిఈటి టీచర్లు లేరు. ఇప్పటికైనా జిల్లా విద్యాధికారి, కలెక్టర్ స్పందించి టీచర్లను నియమించి సమస్య పరిష్కరించాలి.

వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో వారంలో పంపిస్తాను
- విడపు శ్రీనివాస్, ఎంఈఓ



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట జడ్పిహెచ్ఎస్‌లో గత సంవత్సరం హిందీ బోధించే టీచర్ లేని మాట నిజమే. ఈ విద్యా సంవత్సరంలో వారం, పది రోజుల్లో వర్క్ అడ్జస్ట్‌మెంట్‌లో భాగంగా తెలుగు, హిందీ ఉపాధ్యాయులను పంపించే ప్రయత్నం చేస్తాం. పిఈటిని పంపించడం కష్టమే. మూత్రశాలలు నిర్మించేందుకు ప్రపోజల్ పెట్టాం. నోటుబుక్స్ జిల్లా వచ్చిన వెంటనే పంపిస్తాం.

జీప్యాట్‌లో శాతవాహన విద్యార్థుల విజయ దుందుభి

నవతెలంగాణ - కరీంనగర్

అఖిల భారత స్థాయిలో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన జీప్యాట్ (గ్రాడ్యుయేట్ ఫార్మసీ ఆప్టిట్యూడ్ టెస్ట్) లో శాతవాహన విశ్వవిద్యాలయ ఫార్మసీ కళాశాల విద్యార్థులు కళాశాల చరిత్రలోనే అత్యుత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీశైలం తెలిపారు. ఈ పరీక్షల్లో మొత్తం 17మంది విద్యార్థులు కె.సాయికిరణ్, ఎల్.శిరీష, డి.ప్రీతి, ఎం.అరవింద్, వై.స్నేహ, ఎన్.స్వప్న, టి.అఖిల, బి.మేఘన, ఎం.ఆకస్మిత, కె.రాము, కె.సుధారాణి, ఎం.రవీంద్ర బాబు, ఈ.మనీషా, ఏ.లోకేష్, ఏ.రమ్య, ఎల్.బిందు సాహితి, జి.బేబీ అర్హత సాధించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఎస్.మల్లేష్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎం.వరప్రసాద్ విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో సహాయ రిజిస్ట్రార్ వై.కిషోర్, ఫార్మసీ విభాగాధిపతి డాక్టర్ కె.సునీత, అధ్యాపకులు డాక్టర్ బి.భాగ్యలక్ష్మి, జీఎల్.అర్చన, డాక్టర్ సిహెచ్.అనిల్ కుమార్, డాక్టర్ కె.తిరుపతి, డాక్టర్ శ్రీనివాస్ నాయక్, పి.క్రాంతి రాజు, జె.అశ్విని పాల్గొన్నారు.



మాకు ర్యాంకు రావడం వెనుక అధ్యాపకుల ప్రోత్సాహం ఎంతో ఉంది. వారి సూచనలు ఎంతో ఉపయోగపడ్డాయి. నైపర్‌లో సీటు సాధించడమే నా లక్ష్యం.
- కె.సాయికిరణ్



ప్రణాళికా బద్ధంగా చదవడం కలిసి వచ్చింది. అధ్యాపకులు అందు బాటులో ఉంటూ ఎప్పటికప్పుడు సందేహాలు నివృత్తి చేసేవారు. జాతీయ స్థాయి సంస్థలో ఎం ఫార్మసీ చేసి పరిశోధన చేయాలని ఉంది.
- ఎల్.శిరీష

గురువుతో సద్బుద్ధి

అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి



నవతెలంగాణ - కరీంనగర్

గురువు ద్వారానే సద్బుద్ధి కలుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్‌రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో అల్ఫోర్స్ గురువందన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనంతరం ఆయన్ని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్‌లోని తెలంగాణ చౌక్‌లో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఏనుగు రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలను బీఆర్ఎస్వీ కరీంనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు ఫహాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కొండగట్టు దేవస్థానం డైరెక్టర్ బండపల్లి యాదగిరి హాజరై కేక్ కట్ చేసి, స్వీట్స్ పంపిణీ చేసి టపాసులు పేల్చారు. కార్యక్రమంలో దూలం బాలగౌడ్, పుల్కం నరసన్న, ద్యావ మధుసూదన్ రెడ్డి, వెల్మ నవీన్ రెడ్డి, వర్మ, తదితరులు పాల్గొన్నారు.

11వ డివిజన్‌లో మేయర్ పర్యటన

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ 11వ డివిజన్‌లో మేయర్ సునీల్‌రావు సోమవారం పర్యటించారు. రూ.11లక్షల మున్సిపల్ నిధులతో ఎస్‌డబ్ల్యూజీ పైపులైన్ నిర్మాణ పనులకు స్థానిక కార్పొరేటర్ ఆకుల నర్మదనర్సన్నతో కలిసి భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు.

ఆర్థిక సహాయం అందజేత


నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండలం కేంద్రానికి చెందిన షరీఫ్ కుటుంబాన్ని సింగిల్‌విండో అధ్యక్షుడు గుండారపు కృష్ణారెడ్డి సోమవారం పరామర్శించి రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆయనవెంట బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు బండారి బాల్‌రెడ్డి, హసన్‌బాయ్, ఎలగందుల నర్సింలు, బందారపు బాల్‌రెడ్డి, గంట దేవాగౌడ్, నాగరాజు, ఇస్మాయిల్, సద్దాం ఉన్నారు.

అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కరించాలి

- బాధితులకు సత్వర న్యాయం చేకూర్చాలి
- సిరిసిల్ల కలెక్టర్ అనురాగ్ జయంతి

నవతెలంగాణ - సిరిసిల్ల



ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను త్వరగా పరిష్కరించి బాధితులకు సత్వర న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం కలెక్టర్ అనురాగ్ జయంతి అధ్యక్షతన జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి, ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వహక సంచాలకులు ఏ.వినోద్ జిల్లాలో 2018 నుంచి 2023 జూన్ వరకు సిరిసిల్ల సబ్ డివిజన్ పరిధిలో 30 కేసులు, వేములవాడ సబ్ డివిజన్ పరిధిలో 25 కేసులు మొత్తం జిల్లాలో 55 కేసులు నమోదు అయ్యాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో ఎంక్వైరీ వేగంగా పూర్తి చేసి చార్జిషీట్ వేస్తే బాధితులకు న్యాయంతో పాటు ప్రభుత్వ నిబంధనల మేరకు పరిహారం అందుతుందన్నారు. ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దళిత బంధు పథకం కింద లబ్దిదారులకు వారి సూచన మేరకు సుస్థిర జీవనోపాధి లక్ష్యంగా వారికి అనుభవం, దక్షత ఉన్న రంగాలలో యూనిట్ల గ్రౌండింగ్ చేశామన్నారు. ఎస్సీ లబ్దిదారులకు పాడిగేదెల యూనిట్ల మంజూరుకు ప్రత్యేక దృష్టిపెట్టి సాధ్యమైనంత త్వరగా ఎక్కువ మంది ఎస్సీ లబ్దిదారులకు ప్రయోజనం చేకూరేలా యూనిట్‌ల గ్రౌండింగ్ చేస్తామన్నారు.భారత ఎన్నికల సంఘం తెలంగాణలో వచ్చే ఆగస్టు మాసంలో ప్రత్యేక సమ్మరీ రివిజన్ కార్యక్రమాన్ని చేపట్టనున్న దృష్ట్యా జిల్లాలోని అన్ని ఎస్సీ, ఎస్టీ అవాసల్లో 1-10-2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఎస్సీ, ఎస్టీ యువత ఓటు హక్కు నమోదు చేసుకునేలా కమిటీ సభ్యులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు త్వరితగతిన పరిష్కారం అయ్యేలా పోలీస్ శాఖ తమవంతు సహకారం అందిస్తుందన్నారు. సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ చంద్రయ్య వేములవాడ ఆర్డీఓ పవన్ కుమార్, డీఎస్పీ నాగేంద్రచారి, జిల్లా పశు సంవర్ధక అధికారి కొమురయ్య, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రాఘవేంద్ర, సభ్యులు అజ్మీరా తిరుపతి, లఖావత్ తిరుపతి, కే.సుధాకర్, అలువాల ఈశ్వర్, సిరిగిరి రాంచందర్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

నవతెలంగాణ - కరీంనగర్ క్రైం

కారు బోల్తా పడిన ఓ ప్రమాదంలో ఒకరు మృతిచెందారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కరీంనగర్‌లోని అజ్మత్‌పురలో సయ్యద్ అకిల్‌హుల్ రహమాన్ ఈ నెల 2న తన అన్న కొడుకు సయ్యద్ అఫ్జలుల్ రహమాన్ కారులో శబాన అంజుమ్ (48), బంధువులు రుక్యాన బేగం, మొహ్మద్ ఫాతిమా, అమాల్ ఫాతిమా, మిర్జా సమీర్ బేగ్‌తో కలిసి హైదరాబాద్ వెళ్లారు. తిరిగి కరీంనగర్‌కు వస్తుండగా ఈ నెల 3న తెల్లవారుజామున ఆటోనగర్‌కు సమీపంలో బైపాస్ రోడ్డుపై కారు డివైడర్‌ను ఢీకొట్టడంతో బోల్తా పడింది. కారులోని వారికి గాయాలు కాగా అంబులెన్స్‌లో కరీంనగర్‌లో ఆస్పత్రికి తీసుకెళ్లారు. బలమైన గాయాలు కావడంతో అంజుమ్ మృతిచెందింది. మిగతా వారికి స్వల్ప గాయలయ్యాయి. ఈ మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ప్రభుత్వ పాఠశాలల స్వీపర్స్ జీతాలు పెంచాలి

నవతెలంగాణ - కరీంనగర్

కరీంనగర్ జిల్లా ప్రభుత్వ స్కూల్ స్వీపర్లకు జీతాలు పెంచాలని జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరిమా అగర్వాల్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర జిల్లా, మండల పరిషత్ ప్రభుత్వ పఠశాల పరిధిలో 40 సంవత్సరాలుగా నెలకు రూ.5 నుంచి రూ.5200ల నిర్ణీత వేతనంపై పూర్తిస్థాయి పని గంటలు పాఠశాలలో స్వీపర్‌గా పని చేస్తున్నారని, ఈ జీతాలతో కుటుంబ పోషణకు సరిపోవడం లేదన్నారు. కనీస వేతన మంజూరు చేయాలని, బేషరతుగా అందరిని రెగ్యులర్ చేయాలని, సుప్రీంకోర్టు తీర్పు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు రాజమల్లు, ప్రధాన కార్యదర్శి బండారి శంకరయ్య, నాయకులు మొండయ్య, ఎస్టీ అలీం, భూమయ్య, రమేష్, బాపయ్య తదితరులు పాల్గొన్నారు.

కొండగట్టులో గిరి ప్రదక్షిణ

నవతెలంగాణ -మల్యాల

కొండగట్టులో గురు పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షిణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. అంజన్న సన్నిధిలో సతీ సమేతంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.వెంట ఆలయ ధర్మ కర్త లింగ గౌడ్, స్థానిక సర్పంచ్ తిరుపతిరెడ్డి, మల్యాల సర్పంచ్ సుదర్శన్, కొడిమ్యాల ఎంపీపీ మెన్నేని స్వర్ణలత, ఏఎంసీ చైర్మెన్ నరేందర్‌రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణ, అధికారులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నోటు బుక్కులు, స్టేషనరీ అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని సంగెం శ్రీరాంపూర్, పాత దామరాజుపల్లి, గ్రామాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ మెట్‌పల్లి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటుబుక్కులను స్టేషనరీ శనివారం ట్రస్ట్ చైర్మన్ సుర్గి శ్రీనివాస్ గౌడ్ అందజేశారు. ప్రతిభ కలిగి ఆర్థికంగా స్థోమత లేని పిల్లలకు చదువులో ఎటువంటి ఇబ్బంది కలగవద్దు అనే ధృఢ సంకల్పంతో ఒక మహా యజ్ఞం చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు కమలాకర్, దినేష్,రవితేజ,పాల్గొన్నారు.


పుస్తకాలు అందజేస్తున్న ట్రస్ట్ చైర్మన్

కేజీ వీల్స్ ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు

నవతెలంగాణ-రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్, రామగిరి ఖిల్లా ప్రధాన రహదారిలో నడుస్తున్న కేజీవీల్స్ ట్రాక్టర్లను సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఇటీవల రూ.66 లక్షలతో రామగిరి ఖిల్లా వరకు తారు (బీటీ) రోడ్డు వేయడం వేశారు. నవాబ్ పేట గ్రామానికి చెందిన రెండు ట్రాక్టర్లు కేజీవీల్స్‌తో రోడ్డుపైకి రావడంతో రోడ్డు ధ్వంసమౌతోందని సర్పంచ్ స్థానిక నాయకులతో కలిసి ట్రాక్టర్లను అడ్డుకున్నారు.ఎస్ఐ కటికే రవి ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు. వీపిఓ చిందం మల్లయ్య ఇక్కడ చేరుకుని యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.


మాట్లాడుతున్న వీపీవో

దొడ్డి కొమురయ్య విగ్రహావిష్కరణను విజయంతం చేయాలి

నవతెలంగాణ-రామగిరి

మంథని పట్టణంలోని బొక్కలవాగు వంతెనపై ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాటయోధుడు, తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ పార్టీ రామగిరి మండల అధ్యక్షుడు శెంకేషి రవీందర్ కోరారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..మంగళవారం ఉదయం 10.00 గంటలకు దొడ్డి కొమురయ్య విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్‌తోపాటు ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, భూపాలపల్లి జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌లు హాజరు కానున్నారని తెలిపారు. రామగిరి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, టిబిజికేస్ నాయకులు, మహిళా కమిటీ అధ్యక్షురాలు, సభ్యులు ,బిసి, ఎస్సీ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు ,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని రవీందర్ కోరారు.


పోస్టర్ ఆవిష్కరణలో బిఆర్ఎస్ నాయకులు

నవోదయ సీటు సాధించిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థి

నవతెలంగాణ జూలపల్లి

జూలపల్లి మండలం నాగులపల్లి గ్రామానికి చెందిన కుంద అశ్వత్‌సాయి నవోదయ ఫలితాలలో ఉత్తమ ప్రతిభను కనబరిచి నవోదయ సీటును సాధించాడు. మండల ప్రజా పరిషత్ నాగులపల్లిలో ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఉత్తమ ప్రతిభను కనబరిచాడని విద్యార్థిని ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో వి.కవిత అభినందించారు.



పలు కుటుంబాలకు లక్ష్మణ్‌కుమార్ పరామర్శ

నవతెలంగాణ- పెగడపల్లి

పెగడపల్లి మండలం ల్యాగలమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఉమ్మెంతల పాపిరెడ్డి కొద్ది రోజుల క్రితం కాలుకు శస్త్ర చికిత్స చేయించుకోగా సోమవారం జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాపిరెడ్డి పరామర్శించారు. పెగడపెల్లి గ్రామానికి చెందిన సత్యనారాయణ రెడ్డి సతీమణి అంజలీదేవి ఇటీవల మృతి చెందగా సత్యనారాయణ రెడ్డి కుటుంబ సభ్యులను సోమవారం డీసీసీ అధ్యక్షుడు పరామర్శించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర రాములు గౌడ్,విజయ్ భాస్కర్,మారం కొమురయ్య, కోల శ్రీనివాస్, పార్థ సారథి, ప్రశాంత్,ప్రవీణ్,సంజీవ్, వెంకటేష్,అంజయ్య,లింగపెల్లి పెద్ద సత్యం, తిరుపతి,రాజు తదితరులు పాల్గొన్నారు.


పాపిరెడ్డిని పరామర్శిస్తున్న లక్ష్మణ్ కుమార్

ఏడేండ్లుగా తిరుగుతున్నం.. పాసుపుస్తకం ఇప్పించండి

- పెద్దపల్లి కలెక్టర్‌కు బాధితుల ఫిర్యాదు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

అధికారులు చేసిన పొరపాటు వల్ల తమ వ్యవసాయ భూమిలోని ఎకరం 15గుంటలు ఇతరులు పేరున నమోదు చేశారని సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామానికి చెందిన రైతులు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో వేముల రాజు, వేముల పోచమల్లు మాట్లాడుతూ సర్వే నం.54/5లో 2ఎకరాల 5గుంటలు వారసత్వంగా సంక్రమించిందని, అధికారుల పొరపాటు కారణంగా తమకు చెందిన సర్వే నంబరు ఇతరులకు కేటాయించడం జరిగిందని వాపోయారు. నేటి వరకు కూడా ఆ భూమిలో సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అధికారుల చేసిన పొరపాటు వల్ల ఏడేండ్లుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న సంక్షేమ పథకాలు పొందలేక పోతు న్నామని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ధరణి పోర్టల్లో వివరాలు నమోదు చేసి కొత్త పట్టాపాసుపుస్తకము ఇప్పించాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న రైతులు

ఓసిపి-టు ప్రాజెక్ట్ అధికారిగా కె. రాజేందర్

నవతెలంగాణ-రామగిరి

సింగరేణి ఆర్జీ-3 ఏరియాలోని ఓసీపీ-2 ఉపరితల గని ప్రాజెక్ట్ అధికారిగా కె. రాజేందర్ నియమితులయ్యారు. ఈయన స్థానంలో పని చేసిన మత్స్యగిరి నరేందర్ ఎస్ ఓ-టు జీఎంగా బెల్లంపల్లి ఏరియాకు పదోన్నతిపై బదిలీ కాగా, సోమవారం ఆర్జీ-3 ఏరియా జీఎం ఎస్ సుధాకరరావు, చేతుల మీదుగా పిఓ చేరిక పత్రాన్ని రాజేందర్ స్వీకరించారు.

వాల్మీకి మహర్షి గుడికి నిధులు కేటాయించడం హర్షదాయకం

నవతెలంగాణ-మల్లాపూర్

మండలంలోని వెంకట్రావ్‌పేట్ గ్రామంలో గల వాల్మీకి కుటుంబ సభ్యుల ఆరాధ్య దేవమైనటువంటి వాల్మీకి మహర్షి గుడికి కోరుట్ల నియోజకవర్గం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు నిధులు కేటాయించడం హర్షదాయకమని జిల్లా అధ్యక్షుడు మినుగు చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పార్టీ కార్యాల యంలో 3.68 లక్షల ప్రొసీడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ నరసింహారావు, అన్నపు వెంకటి, కనుమల ఆశాలు, జోగుల రెడ్డి, బోండ్ల రాజారెడ్డి, భోగి వెంకటి, సీనియర్ నాయకులు రవి, దశ రెడ్డి, రాజేష్త, దితరులు పాల్గొన్నారు.


ప్రొసీడింగ్ ను అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-కోరుట్ల

పట్టణంలోని కాల్వ గడ్డ నుండి రామేశ్వర ఆలయం, పోచమ్మ గుడి, జెపి బాయ్స్ స్కూల్, జామే మసీద్ మీదుగా తార్ రోడ్డు వేయాలని కోరుట్ల ఎమ్మెల్యేకు వార్డు కౌన్సిలర్ అన్వర్ వినతి పత్రం అందజేశారు. ఇదే దారి గుండా సంగెం, నాగులపేట పోయే దారి అని, వాగులో దహన సంస్కారాలు చేయడానికి వెళ్లతారని వెంటనే రోడ్డు వేయాలని కోరారు.ఎమ్మెల్యే స్పందించి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశాలను ఆదేశించారు. బీఆర్ఎస్ పట్టణ మైనార్టీ వైస్ ప్రెసిడెంట్, కౌన్సిలర్ ఎండి. ముజఫర్ అహ్మద్ (సజ్జు) ఎండీ. రహీమ్ కౌన్సిలర్, కోరుట్ల పట్టణ ఎంఐఎం అధ్యక్షులు ఎండీ. సాబీర్, తదితరులు ఉన్నారు.

రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

- తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

రంగనాథ స్వామి ఆలయ అభివృద్ధికి సీఎం నిధులు కేటాయిం చాలని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని అన్నారు. సోమవారం గురు పూర్ణిమను పురస్కరించుకొని రాష్ట్రంలోని అతీ ప్రాచీన మైన శ్రీ రంగనాథస్వామి వారిని తెలంగాణ ప్రజాసంఘాల జే.ఏ.సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్ని భాగ్యలక్ష్మి కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు జాపతి రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల రమేష్ లు పాల్గొన్నారు.


పూజలు నిర్వహిస్తున్న బొంకూరి సురేందర్ సన్నీ దంపతులు

బడాబాబుల నుంచి మా భూమిని తిరిగి ఇప్పించండి

- ఆందోళన చేపట్టిన బాధితులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

50 ఏండ్లకు పూర్వ తమ కుటుంబానికి ప్రభుత్వం కేటాయించిన 17గుంటల భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న బడాబాబుల నుంచి తమ భూమిని కాపాడాలని కోరుతూ వారసులు సోమవారం ఆందోళన చేపట్టారు. బాధితులు తెలిపిన వివరాల వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌కు సమీపంలో రజాకర్ల పాలన సమయంలో సర్వే నం. 232లో 17గుంటల భూమిని కేటాయించింది. అప్పటి నుండి వారు సాగు చేసుకుంటన్నారు. ఉపాధి నిమిత్తం తామంతా ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారు. దీనిని ఆసరాగా తీసుకొని కొంతమంది వ్యక్తులు భూమిని ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు వాపోయ్యారు.అధికార బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకుడు కూడా ఉన్నారని ఆరోపించారు. దళితులకు కేటాయించిన భూమిని ఎలా రిజిస్ట్రేషన్ చేసుకుంటారని, ఇందులో రెవెన్యూ అధికారుల హస్తం ఉందని వారు ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళన చేపట్టిన వారిలో కుటుంబసభ్యులు కుక్క శంకరయ్య, అక్కనపల్లి రాజేశ్వరి, లచ్చవ్వ, తిరుపతమ్మ, సత్యవతి, దుర్గాప్రసాద్, లావణ్య, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.


ఆందోళన చేపట్టిన బాధితులు

యువకుడికి ఎలక్ట్రికల్ ఎల్ టి మిషన్ అందజేత

నవతెలంగాణ-మల్లాపూర్

మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన ఇల్లేందుల మనోజ్ ఉపాధి నిమిత్తం ఎలక్ట్రిల్ ఎల్‌టి మిషన్‌ను కోరుట్ల నియోజకవర్గ నాయకులు పూదరి నిశాంత్ కార్తికేయ సోమవారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. యువకులకు ఉపాధి కల్పించేందుకు ఎప్పుడు ముందుంటానని అన్నారు. యువకులు ముత్యాల రాఖీ పటేల్, నాగుల వినోద్ గౌడ్,కొండా రాజ శేఖర్, గన్నరపు సురేష్, ముస్కారి రాకేష్, పెజ్జరపు సంతోష్, ముస్కారి రమేష్, తదితరులు పాల్గొన్నారు.


అందజేస్తున్న కార్తికేయ

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 129 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

EKU SRINIVAS & Others
3. NARSAIAH ERRA, S/o RAJAIAH E,aged about 59 years, Occ:General Mazdoor Gdk2 Incline, R/o.HNO.8-1-397, HANUMANNAGAR, GODAVARIKHANI, KARIMNAGAR, TELANGANA.
4. RAMA RAO PUPPALA, S/o CHANDER RAO P, Aged About 55 Years, Occ: Ep Operator R G - I Area, R/o. QNO.C-65, VIDYANAGAR, KARIMNAGAR,TELANGANA.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 236 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

PALAMAKULA MAHENDER REDDY & Others
1. Palamakula Mahender Reddy S/o. Gopal Reddy Age: 33years, Occ: Agriculture, R/o. H.no. 2-132, Chamanpally, Dharmaram, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 254 OF 2019

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

MEKALA RAJESH & Others
1. MEKALA RAJESH, S/o. Mallaiah, Age: 34Yrs, Occ: Contract Basic EDLB Peon, Godavarikhani, R/o. Q.No: D-871, Hanuman Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Paddapalli.
2. BOMMAKA RAJESH, S/o. Rayalingu, Age: 37Yrs, Occ: TS Postal Asst. MNCL A.O., R/o. Q.No: D-262, Beside Court, Shivaji Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
3. JANAGAM RAMESH, S/o. Chandraiah, Age: 31Yrs, Occ: Badli Worker, Adriyala LWP, RG-III Area, R/o. H.No: 7-2-45, Vill: Janagam, Ramagundam, Dist: Peddapalli.
4. PAKALAPATI DHARMARAJU, S/o. Yesoh, Age: 32Yrs, Occ: General Mazdoor, GDK 11A Incline, RG-I Area, R/o. Q.No: D-801, Hanuman Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 126 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

AKKIRALA SWAMY & Others
3. MOTHE DINESH VARMA, S/o. MADANAIAH, Age: 26 yrs, Occ: Badli Worker, RG-I Area, GDK-5Inc, R/o. H.No.14-5-628, Jawahar Nagar, Godavarikhani, Dist: Peddapalli.
4. SUNKARI UPENDAR REDDY S/o. CHANDRA REDDY, Age:37yrs, Occ: General Mazdoor RG-III Area, Adriyala LWP, R/o. H.No: 2-144, Begumpet X Road, Kamanpur, Godavarikhani, Dist:Peddapalli.
5. PEDDAPELLI VISHNUVARHAN, S/o. NARAYANA, Age: 41yrs, Occ: General Mazdoor RG-III Area Adriyala LWP, R/o. H.No: 13-2-329, Vittal Nagar, Godavarikhani, Dist:Peddapalli.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 196 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, RAMNAGAR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

MUNIGOTI DIVYA SRI & Others
1. MUNIGOTI DIVYA SRI, W/o. Naresh Kumar, Age: 28Yrs, , R/o. H.No. 1-39, Rathnapur, Kamanpur, Peddapally.
3. VUDDANDA NARESH KUMAR, S/o. Ramesh, Age: 31Yrs, Occ: Live Stock Assistant, Porandla, Karimnagar, R/o. H.No: 6-47, Venkatraopalli, Julapalli, Karimnagar.
4. BEEMANADULA SHIVUDU, S/o. Shankaraiah, Age: 34Yrs, Occ: Purohitham, R/o. H.No: 2-88, Bommapur, Mahadevpur, Bupalpalli.
6. MEDI SRUJAN KUMAR, S/o. Ramesh, Age: 30Yrs, Occ: Live Stock Assistant, O/o. Joint Director, Collectorate, R/o. H.No: 3-81/1, Lingapur, Manakondur, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will bedecided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 213 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GANDHI ROAD Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

RACHAKONDA CHAITANYA & Others
1. RACHAKONDA CHAITANYA , W/o. Anil, Age: 31Yrs, Occ: Sr. HR Recruiter Anblick Solutions Pvt. Ltd. Madhapur, R/o. H.No. 7-2-868, Mankammathota, Karimnagar.
2. THADURI BHAGYA LAXMI, W/o. Dhanujan, Age: 33Yrs, Occ: Office Subordinate Govt. Junior College vemulawada, R/o. H.No: 5-5-9, Kapuwada, karimnagar.
3. THADURI JHANSI, W/o. Srinivas, Age: 36Yrs, Occ: S.A (Phy- Science) ZPHS Balarajupally. R/o. H.No: 9-6-109, Vemulawada, Rajanna Sircilla.
4. PITTALA PRADEEP KUMAR, S/o. Kishtaiah, Age: 41Yrs, Occ: Junior Assistant District Jail, Karimnagar, R/o. H.No: 6-6-119, Karkanagadda, Karimnagar.
5. RACHAKONDA SANTHOSH KUMAR, S/o. Venkateshwar Rao, Age: 32Yrs, Occ: Private Employee, R/o. P.No. 503, Om Sai Sannidhi Apts, Maruthinagar, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 237 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

MUNIGANTI DIVYA SRI & Others
1. Muniganti Divya Sri D/o. Pentaiah Age: 28years, R/o. H.no. 10-3-213, Vidyanagar, Karimnagar.
2. Vuddanda Naresh Kumar S/o. Ramesh Age: 31years, Occ: Animal Husbandry Rural Live Stoct Asst., Porandla, R/o. H.no. 10-3-213, Vidyanagar, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 254 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KNR 8 COLLECTORATE Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years,
R/O. KARIMNAGAR, of above Chit fund.
.........Disputant

VERSUS

GADDI SWAMYNATH & Others
1. Gaddi Swamynath S/o. Narsaiah Age: 34years, Occ: Supervisor, Godowns, R/o. H.no. 8-6-266/1, Krishna Nagar, Godavarikhani, Karimnagar.
4. Anumala Raju S/o. Rajesham Age: 23years, Occ: Prop: Varahi Computers Sales & Services, R/o. 2-7/A, Post: Bandampally, Mdl: Peddapally, Karimnagar.
5. Kotte Sujatha D/o. Ramulu Age: 29years, Occ: M/s. Vaishnavi Transport, R/o. H.no. 9-5-371, Ramnagar, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 124 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

PAIDAKULA SAMPATH & Others
1. PAIDAKULA SAMPATH, S/o. Posham, Age: 42Yrs, Occ: Business Executive, Supraja Hospital Health Care Pvt. Ltd., Hyd., R/o. H.No: 14-4-81, Vittal Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
6. BURUGULA KRISHNA, S/o. Komuraiah, Age: 56Yrs, Occ: General Mazdoor, Medipalli OC, RG-I Area, R/o. H.No: 5-6-156/1, Krishna Colony, NTPC, Ramagundam, Dist: Peddapalli.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 193 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, RAMNAGAR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

INNANI MANOJ KUMAR & Others
2. DEVASANI SAIRAJ, S/o. Srinivas, Age: 27Yrs, Occ: General Store, Ganji, Karimnagar, R/o. H.No: 2-1-10, Flot No. 403, vishwanath Complex, Karimnagar.
3. VEMULA JANARDHAN, S/o. Nagaiah, Age: 49Yrs, Occ: Varshitha Kiranam&General Stores Karimnagar, R/o. H.No: 3-69, Algunur, Thimmapur. 505527.
4. KANDI KRISHNA REDDY, S/o. Madhava Reddy, Age: 56Yrs, Occ: Sai Krishna Electrical Winding Works, Karimnagaar, R/o. H.No: 3-7-234, Vavilalapally, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 540 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KARIMNAGAR-9 Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

SURISHETTY SATHISH KUMAR & Others
2. NALLASAB HARI KRISHNA, S/o. Laxmaiah, Age: 38years, Occ: Office Sub D.E.O, Rajanna Siricilla, R/o. H.no. 9-7-83, Ramnagar, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 239 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

POSHALA LAVANYA & Others
2. Shatarashi Pradeep Kumar S/o. Bapu Rao Age: 33years, Occ: Weighting Scales Business, R/o. H.no. 1-10/B, Vill: Venkatapur, Warangal.
3. Adlagatta Vasanta D/o. Lachaiah Age: 41years, Occ: M/s. Megana Ladies Tailors, Siddi Vinayaka Ladies Tailors, New Bustand, Jagtial, R/o. H.no. 1-2-24, Jagtial.
5. Bhukya Raju Nayak S/o. Jagu Nayak Age: 38years, Occ: Attender, PS-Jakaram, R/o. Vill: Banglawpally, Post: Kondapur, Mdl: Ganpur, Dist: Warangal.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 498 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, VIDYANAGAR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

GUDEPU SRINIVAS & Others
1. GUDEPU SRINIVAS, S/o. Rajaiah, Age: 38Yrs, Occ: Private Employee, R/o.H.No. 2-22/1, Gattududdenapally, Manakondur, Karimnagar.
3. NOOTHI SATHISH KUMAR, S/o. Papaiah, Age: 34Yrs, Occ: Assistant Manager, Cipla Limied, Karimnagar, R/o. H.No. 1 Floor, Hina BSNL Tower, Mukarampura, Near Axis Bank, Karimagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

ఏనుగు రవీందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 763 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, RAMPUR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

SOMISHETTY VANI & Others
1. SOMISHETTI VANI W/o. Venkateshwarlu Age: 40years, Occ: Mahalaxmi Kiranam, R/o. H.no. 5-4-264, Kapu Wada, Karimnagar.
2. SOMISHETTI VENKATESHWARLU S/o. Durgaiah Age: 52years, Occ: M/s. Mahalaxmi Kiranam & General Store, R/o. H.no. 5-4-264, Kapu Wada, Karimnagar.
3. THUMULA KRISHNA S/o. Kumara Swamy Age: 35years, Occ: Police Constable-867, Special Police, R/o. H.no. 5-6-399/1, Kapuwada, Karimnagar.
4. THUMULA SHIVA S/o. Kumara Swamy Age: 31years, Occ: LIC Lien, R/o. H.no. 5-6-399/1, Kapuwada, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 754 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, RAMPUR Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

GANNU RAVICHANDRA & Others
1. Gannu Ravichandra S/o. Buchaiah Age: 48years, Occ: M/s. Venkatasai Kiranam & General Stores, R/o. H.no. 6-23/2, Chowrasta, Mulkanoor, Beemadevarapally, Karimnagar.
4. Dharmapuri Shekar S/o. Ram Prasad Age: 49years, Occ: Police Constable, R/o. H.no. 5-7-272, Housing Board Colony, Karimnagar.
5. Papannagari Srinivas Goud S/o. Venkat Goud Age: 37years, Occ: M/s. Ruchi Fast Food Centre, R/o. H.no. 9-5-175, Shiva Nagar, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 121 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund.
..........Disputant

VERSUS

AKKIRALA SWAMY & Others
2. PEDDAPALLY VISHNUVARDHAN, S/o. NARAYANA, Age:28Yrs, Occ: Badli Worker RG-III R/o.H.No.13-2-239, Vittal Nagar, Godavarikhani, Mdl: Ramgundam, Dist: Peddapalli.
4. SAMUDRALA NAGARAJU, S/o. VENKANNA, Age:24yrs, Occ: Junior Mining Eng TR,GDK-2A (HDRCORP), R/o. H.No. Q.No. T2-74 G.M Colony, Godavarikhani, Mdl: Ramgundam, Dist: Peddapalli.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 703 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, KARIMNAGAR-I Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

MOHAMMED ZAMEER & Others
1. MOHAMMED ZAMEER S/o. Yakub Age: 45years, Occ: Mahindra Bolero Vehicle, R/o. H.no. 1-53, Housing Board Colony, Karimnagar.
3. MOHAMMED JAHANGEER S/o. Nazeer Age: 51years, Occ: Line Inspector, Karimnagar-T-6 Town, R/o. H.no. 6-2-319/A, Hussainipura, Karimnagar.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 828 OF 2018

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

NOOKALA SRINIVAS & Others
1. NOOKALA SRINIVAS, S/o : Mondi, Age : 39 Yrs, Occ : General Mazdoor CHP GDK OC-3, R/o : H.No:- 8-2-66, Vinobha Nagar, Godavarikhani, Mdl: Ramagundam, Dist: Peddapalli.
5. NOMULA LINGAMURTHY, S/o: Kankaiah, Age : 53 yrs, Occ : Fitter Area Work Shop, R/o :Q.No:- T2-143, Krishna Colony, Bhoopalapally, Dist: Warangal.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 944 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

RAMESH THOTA & Others
3. SHANKAR ALUPULA, S/O RAJAMALLU, Aged About 42 Years, Occ: Electrician Gdk-5 Incline, R/o. HNO 9-6-23, VITTALNAGAR, GODAVARIKANI, PEDDAPALLY,TELANGANA.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will bedecided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR
ARB. No. 122 OF 2020

Between:
KAPIL CHITS (KAKATIYA) PRIVATE LIMITED., Represented by its Divisional Manager, GODAVARIKHANI Branch, D. Hanumanth Rao S/o Bhoomaiah, age:57years, R/O. KARIMNAGAR, of above Chit fund
...........Disputant

VERSUS

THIPPARAPU SRINIVAS & Others
4. VENKATESHWARLU ATA, S/O RAMAIAH, Aged About 48 Years, Occ: General Mazdoor O/o Gdk 10 Inc R G 3, R/o. H.NO.398-D, 4RTH FLOT, GANDHINAGAR, GODAVARIKANI, TELANGANA.
.... Opponents

Take notice that the above dispute is filed against you and others for recovery of money Several times notices were issued to you, But you have failed to receive the same. The above dispute is posted on 27-07-2023 for your appearance On that day you have to appear in person at 11.00 A.M. Before the Deputy Register referred above. Other wise the case will be decided ex-party.

DEPUTY REGISTRAR OF CHITS /ARBITRATION KARIMNAGAR

అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద మహిళకు అమ్మ పరివార్ చేయూత

నవతెలంగాణ-గోదావరిఖని క్రైం:

గోదావరిఖని గంగానగర్ 8 డివిజన్‌కు చెందిన నిరుపేద మహిళలకు ప్రమాదవశాత్తు కాలు వెనక పెద్ద నరం తెగి వైద్య ఖర్చుల కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుంది. సమాచారం తెలుసుకున్న అమ్మ పరివార్ చేయూత వారం రోజుల క్రితం వెళ్లి తక్షణ సహాయంగా 2వేల రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగింది. మళ్లీ తిరిగి సోమవారం కూడా అమ్మ పరివార్ స్వచ్ఛంద సేవ సంస్థ ద్వారా అమ్మపరివార్ సంస్థ మిత్రులు, దాతలు అందించిన సహకారంతో మొత్తం 8 వేల రూపాయలను డివిజన్ కార్పొరేటర్ దాతు శ్రీనివాస్ చేతుల మీదుగా ఆ బాధిత మహిళకు వైద్య ఖర్చుల నిమిత్తం అందించారు.



కార్యక్రమంలో సంస్థ సభ్యులు మంద కరణ్, పారిపల్లి రాజు, మసూద్, నిర్వాహకులు మంద నాగరాజు తదితరులున్నారు.

మైనింగ్ ఇంజినీరింగ్ విద్యార్థులకు జీఎం అభినందన



అభినందిస్తున్న జీఎం మనోహర్

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:

ఏరియా జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ జేఎన్టీయు (మంథని) మైనింగ్ ఇంజినీరింగ్ విద్యార్థులను అభినందించారు. జీడికే 7 ఎల్ఇపి గనిని పర్యాటక కేంద్రంగా తయారు చేసినప్పుడు గనిని వీక్షకులకు సందర్శనకు వచ్చినప్పుడు వారికి పూర్తి అవగహన కల్పించి వెలుపల భూగర్భ గని నమునాను కళ్ళకు కట్టినట్లు రెండు నమూనాలు వర్చువల్ కోల్ మైన్, షాఫ్ట్ వైండింగ్ సిస్టంను తయారు చేసినందుకు గాను జనరల్ మేనేజర్ ఎ.మనోహర్ అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిజీఎం పర్సనల్ అధికార ప్రతినిధి జీ.రాజేంద్రప్రసాద్, డిజీఎం ఐఇ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే సుంకెరవిశంకర్

నవతెలంగాణ-మల్యాల

మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు గ్రామానికి చెందిన గుర్రం మల్లేశం భార్య శ్యామల ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారికి కుటుంబ సభ్యులను చొప్పదండి ఎమ్మెల్యే సుంకెరవిశంకర్ సోమవారం పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

ఓదెల మల్లికార్జున స్వామి ఆలయంలో షాపుల నిర్వహణకు వేలం

నవతెలంగాణ-ఓదెల

ఓదెల శ్రీ మల్లికార్జునస్వామి ఆలయం ఆవరణలో షాపుల నిర్వహణ కోసం ఈనెల 5న బహిరంగ వేలం నిర్వహిస్తామని కార్య నిర్వహణాధికారి సదయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ బహిరంగ వేలంలో స్వీట్ హౌస్, హోటల్,మానియార్ సామాగ్రి, గాజులు అమ్ముకోవడానికి లైసెన్సు పొందాలంటే షరతులకు లోబడి ధారవత్తు సొమ్ము 25 వేల రూపాయలతో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.లైసెన్సు కాలపరిమితి 2023 జులై 14వ నుండి 2024 ఉగాది వరకు షాపులు నిర్వహించుకోవచ్చు అని తెలిపారు.

పొలాస మహాజన్ సంపర్క్ అభియాన్



కరపత్రాలు అందజేస్తున్న బీజేపీ నాయకులు

నవతెలంగాణ-జగిత్యాలటౌన్

జగిత్యాలరూరల్ మండలం పొలాస గ్రామంలో మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా పొలాస గ్రామంలో "గడప గడప"కు బీజేపీ కార్యక్రమం సోమవారం నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులురాలు మాజీ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ బోగ శ్రావణి, పార్టీ నాయకులు పన్నాల తిరుపతిరెడ్డి, జగిత్యాల రూరల్ మండల అధ్యక్షుడు నలువాల తిరుపతి, బీజేవైఎం మండల అధ్యక్షులు పూదరి శ్రీనివాస్, బీజేవైఎం మండల కార్యదర్శి మేళ్ల దామోదర్, బీజేవైఎం అధికార ప్రతినిధి కురుమ రమేష్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.బీజేపీ బీర్పూర్ మండలం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను డాక్టర్ బోగ శ్రావణి ప్రారంభించారు.పన్నాల తిరుపతి రెడ్డి, బీర్పూర్ మండల అధ్యక్షులు మ్యాడ జనార్ధన్, బీజేవైఎం నాయకులు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కోర్సులులో ఫ్యాకల్టీకి దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-యైటింక్లైన్ కాలనీ:

2023-24 సంవత్సరానికి గాను సింగరేణి సేవా సమితి ఆర్జీ-2 ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వొకేషనల్ కోర్సులైన టైలరింగ్, మగ్గం, భ్యూటీషియన్, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులు నేర్పించడానికి ఫ్యాకల్టీ టీచర్ల్స్ నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్టు ఏరియా డీజీఎం (పర్సనల్) అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్ సోమవారం ఒక ఒక ప్రటనలో పేర్కొన్నారు. దరఖాస్తులతో పాటు నేర్పించు కోర్సు సర్టిఫికెట్స్, అనుభవం, విద్యార్హత సర్టిఫికెట్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, పాస్ పోర్ట్ సైజ్ ఫొటోజత చేసి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆర్జీ-2లో అదజేయాలని, వివరాలకు పర్సనల్ డిపార్ట్మెంట్‌లో సంప్రదించాలని కోరారు. దరఖాస్తులకు చివరి తేదీ 15.07.2023 శనివారం లోపు అందజేయాలని తెలిపారు.

డ్రమ్ సిడర్ ఉపయోగాలపై రైతులకు అవగాహన

నవతెలంగాణ - మెట్ పల్లి

మండలంలోని మెట్లచిట్టాపూర్ గ్రామంలో సోమవారం మండల వ్యవసాయ అధికారి సాహిద్ అలీ రైతులకు డ్రమ్ సిడర్‌తో విత్తనాలు విత్తుకొనే విధానంపై అగాహన కల్పించారు. అనంతరం గ్రామానికి చెందిన రైతు రాజారపు భూమేశ్వర్ పొలంలో డ్రమ్ సిడర్ తో వరి విత్తనాలను ప్రయోగత్మకంగా విత్తి రైతులకు అవగాహన కల్పించారు. గ్రామ వ్యవసాయ అధికారి వినోద్, సర్పంచ్ శేఖర్ రెడ్డి. రైతులు, పాల్గొన్నారు.

క్రీడా పాఠశాలలో ప్రవేశాల ఎంపిక

నవతెలంగాణ-మేడిపల్లి

మేడిపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలలో చదువుతున్న 4,5వ తరగతి విద్యార్థులకు రాష్ట్ర క్రీడల పాఠశాలలో ప్రవేశం కోసం మండల స్థాయి క్రీడ ఎంపిక పరీక్ష నిర్వహిస్తున్నట్టు ఎంఈవో గంగుల నరేశం ఓ ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు వయసు నిర్ధారణ పత్రం, ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్, పాస్పోర్ట్ సైజ్ ఫొటోలు (10), మంగళ, బుధవారాలలో 4వ,5వ తరగతుల విద్యార్థులు మేడిపల్లి గురుకుల పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్ లక్ష్మిరామ్ నాయక్‌ను సంప్రదించాలని 9849019295 వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

సీజనల్ వ్యాధుల కట్టడికి పకడ్బందీ చర్యలు

పెద్దపల్లి కలెక్టర్ సంగీత సత్యనారాయణ

నవతెలంగాణ- పెద్దపల్లి

సీజనల్ వ్యాధుల కట్టడికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. సీజనల్ వ్యాధుల నివారణపై సోమవారం సమీకృత కలెక్టరేట్‌లో .జిల్లా అదనపు కలెక్టర్లు వి. లక్ష్మీనారాయణ, కుమార్ దీపక్‌లతో కలిసి సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దోమలు వృద్ధి చెంది వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి ఆదివారం విద్యా సంస్థల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని, జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలలు, ఆదర్శ పాఠశాలలు, కేజీబీవీలలో చదివే పిల్లల ఆరోగ్య పై ప్రతి రోజూ మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. గత సంవత్సరం బేగంపేట, గద్దలపల్లి, గర్రెపల్లి, జూలపల్లి, ముత్తారం, రాఘవపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో అధిక డెంగ్యూ కేసులు నమోద య్యాయని, ఈ ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. మండలాల వారీగా తీసుకోవాల్సిన చర్యలపై సమీక్షా సమావేశాలు నిర్వహించాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్,



జిల్లా మలేరియా అధికారి రాజమౌళి, డీ.సీ.హెచ్.ఎస్. డాక్టర్ కె.శ్రీధర్, జిల్లా అధికారులు, పాల్గొన్నారు.

ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ ఆవిష్కరణలు పంపాలి

ఆగస్టు-5 వరకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనే వారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ తెలిపారు. ఇంటింటా ఇన్నోవేటర్ 2023 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ సోమవారం కలెక్టరేట్‌లో ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ, పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయసు, ప్రస్తుత వృత్తి, గ్రామం పేరు, జిల్లా పేరు తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543 కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ ఆగస్ట్ 5 అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేస్తామని తెలిపారు.

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. సంగీత సత్యనారాయణ అదనపు కలెక్టర్‌లు వి. లక్ష్మీనారాయణ, కుమార్‌దీపక్‌లతో కలిసి అర్జీలను స్వీకరించారు.

ఈ నెల 6 నుంచి సమ్మెలోకి వెళ్తాం

- **ది సింగరేణి భూనిర్వాసితుల వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు**

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో కొనసాగుతున్న అద్దె వాహనాల నిర్వహకుల సమస్యలను ఈ నెల 5లోగా పరిష్కరించని పక్షంలో 6 నుంచి సమ్మెలోకి వెళ్తామని ది సింగరేణి భూనిర్వాసితుల వెహికిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిఎంపిఎఫ్‌ను పూర్తిగా రద్దు చేయాలని, యూనిట్



మాట్లాడుతున్న అసోసియేషన్ నాయకులు

రేట్ వేరియేషన్ విధానాన్ని పొందుపరచాలన్నారు. అద్దె వాహనాల యూనిట్ రేట్‌ను 2017 సంవత్సరం నుంచి పెంచడం లేదని, యూనిట్ రేట్‌ను పెంచాలన్నారు. ప్రస్తుతం నడుస్తున్న 3 సంవత్సరాల కాలపరిమితి వాహనాలకు గాను 6 సంవత్సరాల కాలపరిమితి పెంచాలని, ఇప్పటి నుంచి ఇచ్చే వాహనాలకు కూడా కాలపరిమితిని 6 సంవత్సరాలు చేయాలనని, అదనపు కిలోమీటరు రూ.20 పెంచాలని, ఓసిపిలలో నడుస్తున్న అద్దె వాహనాలకు స్లాబ్ రేట్ పెంచాలని తదితర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అసోసియేషన్ అధ్యక్షులు తోట సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి గాజనవేన శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కొయ్యడ శంకర్, ఉపాధ్యక్షులు తోడేటి సదానందం తోపాటు అద్దె వాహనాల యాజమానులున్నారు.

పల్లెనిద్రతో సమస్యలు పరిష్కారం

నవతెలంగాణ-రాయికల్

ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకోవడానికే పల్లెనిద్ర కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్టు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ అన్నారు.రాయికల్ మండల తాట్లవాయి,అలియా నాయక్ తండ, ధర్మాజీపేట గ్రామాల్లో "మీరు- నేను" కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే పల్లె నిద్ర చేశారు. సాయంకాలం గ్రామాల్లో సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ంంజూరు చేసిన పనులు, పలు పథకాలను ప్రజలకు వివరించి గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం ఉదయం గ్రామలలో పలు వార్డులు తిరుగుతూ ప్రజలతో మాట్లాడుతూ సమస్యలు తెలుసుకున్నారు. తాట్లవాయి గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ, యాదవ సంఘం భవనానికి మంజూరు చేసిన రూ.2.80 లక్షలు, హనుమాన్ ఆలయ అభివృద్ధికి మంజూరు చేసిన రూ.2 లక్షల ప్రొసీడింగ్స్‌ను అందజేశారు. దర్మాజీపెట్ గ్రామంలో రూ.3 లక్షలతో మాల సంఘం భవనం, రూ.3 లక్షతో మహేంద్ర మేదరి సంఘం అభివృద్ధికి భూమి పూజ చేసి,శ్రీ కష్ణ యాదవ సంఘానికి రూ.2 లక్షలు మంజూరు కాపీలను అందజేశారు. ఎంపీపీ లావుడ్యా



హైమస్ లైట్ ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

సంధ్యారాణి సురేందర్ నాయక్,జడ్పీటీసీ అశ్విని జాదవ్,సర్పంచ్‌లు రాగి సాగరిక శ్రీనివాస్,నందు నాయక్,మారం పెళ్లి స్నేహలత హరీష్,ముద్దసాని రాజమౌళి, వైస్ ఎంపీపీ మహేశ్వరరావు, ఉపసర్పంచ్‌లు పాలకుర్తి వెంకటేష్, ఆకుల మల్లేష్, మండల పార్టీ అధ్యక్షులు కొల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వైద్యుల తీరుపై కాంగ్రెస్ నేతల ధర్నా

- **హాజరు వేసుకుని వెళ్తున్నారని రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపిన కాంగ్రెస్ నాయకులు**

నవతెలంగాణ-రాయికల్

అదొక పెద్ద ఆస్పత్రి.. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం 12 మంది డాక్టర్లు నియమించింది. కానీ రోగులకు వైద్య సేవలు అందించడంలో వైద్యులు అందుబాటులో లేరని తెలియడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రభుత్వాసుపత్రిని సోమవారం ఉదయం సందర్శించారు. ఆస్పత్రిలో ఒక్క వైద్యుడు లేకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదానికి గురై వచ్చిన వ్యక్తికి సరియైన చికిత్స చేయకుండా ఎందుకు పంపించారంటూ ప్రశ్నించారు. పరీక్షలు ఆసుపత్రిలో చేయకుండా ప్రయివేట్ ఆస్పత్రికి ఎందుకు పంపిస్తున్నారంటూ మండిపడ్డారు. దీంతో రోడ్డుపై కాంగ్రెస్ నాయకులు బైఠాయించి నిరసన తెలిపారు. ధర్నా



ధర్నా చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

వద్దకు చేరుకున్న పోలీసులు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు.అయినా వినకపోవడంతో ఆస్పత్రికి వెళ్లి మళ్లీ తిరిగి వచ్చిన మహిళా వైద్యురాలు ఇద్దరు ధర్నా వద్దకు సమస్య పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ కొయ్యేడి మహిపాల్, ఎద్దండి దివాకర్,బాపురపు నర్సయ్య,రమేష్,అశోక్, మున్ను, బత్తిని చిన్న భూమయ్య, నాగరాజ్, సుదవెని మురిళి, కిరణ్, చౌదరపు లక్ష్మి నారాయణ, కడ కుంట్ల నరేష్, రాకేష్, దాసరి శ్రీనివాస్ పాలెపు బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి నష్టపరిహారం చెల్లించేందుకు ఒప్పందం

నవతెలంగాణ-గోదావరిఖని:

టెక్నోకేర్ కాంట్రాక్టర్ కింద పని చేస్తున్న కోయా సురేష్ బాబు ఎన్టీపీసీ ఎహెచ్‌పి బాటమ్ యాష్ స్టేజ్ 2 ఏరియా సూపర్ వైజర్‌గా విధులు నిర్వహిస్తున్న క్రమంలో ఆదివారం ఉదయం షిఫ్ట్‌లో పని చేస్తుండగా ఆకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే అతన్ని అత్యవసర చికిత్స కోసం కరీంనగర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ ఆయన మృతి చెందాడు. కాగా నష్టపరిహారం కింద 10,50,000 రూపాయలు ఇచ్చేందుకు ఒప్పందం కుదిరినట్లు ఎన్టీపీసీ కాంట్రాక్టు కార్మిక సంఘాల యునైటెడ్ ఫోరం నాయకులు తెలిపారు. దహన సంస్కారాలకు 50వేల రూపాయలు చెల్లించేందుకు ఒప్పందం జరిగింది. ఈ నష్టపరిహారాన్ని 3.8.2023లోపు చెల్లించడానికి టెక్నోకేర్ కాంట్రాక్టర్ వెంకన్న ఒప్పుకున్నట్లు నాయకులు తెలిపారు.



ఒప్పంద పత్రాన్ని అందజేస్తున్న నాయకులు

వడ్డెర కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలి



నిరసన తెలుపుతున్న సంఘం నాయకులు

నవతెలంగాణ - పెద్దపల్లి టౌన్

సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనకబడి ఉన్న వడ్డెర కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చాలని కోరుతూ పెద్దపల్లి కలెక్టర్ సంగీత సత్యనారాయణకు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వడ్డెర యువజన సంఘం, చారిటేబుల్ ట్రస్టు జిల్లా వైస్ చైర్మన్ కుంట పోశెట్టి, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లపు బాలక్రిష్ణ మాట్లాడుతూ.. బిసి కేటగిరిలో కొనసాగించడం వల్ల విద్య ఉపాధి అవకాశాలు పొందలేకపోతున్నామని, 75 ఏండ్లల్లో వడ్డెరల స్థితిగతుల్లో ఎలాంటి మార్పు రాలేదని పేర్కొన్నారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ శివరాత్రి వెంకటేష్, రాష్ట్ర యూత్ ప్రెసిడెంట్ ఓల్లపు సాయికుమార్, రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు ఆలకుంట రాజేశం, జిల్లా నాయకులు కోట సురేందర్, కోట సమ్మయ్య, కోట పెద్ద సమ్మయ్య పాల్గొన్నారు

ఉమ్మడి మేడిపల్లి మండలంలో కుక్కల స్వైర విహారం

నవతెలంగాణ-మేడిపల్లి

ఉమ్మడి మేడిపల్లి మండలంలోని వల్లంపల్లి, కల్వకోట, గ్రామాల్లో కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయి. బైక్ వెళ్తున్న వారి వెంబడించి వారిపై దాడి చేస్తున్నాయి. సోమవారం బైక్‌పై వెళ్తున్న గడ్డం శేఖర్ రెడ్డి, లింగంపల్లి హర్షవర్ధన్ (5)ను కుక్కలు తీవ్రంగా గాయపర్చాయి. వారిని కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వరుస ఘటనలతో మండల ప్రజలు భయాందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి కుక్కల బెడద నుంచి రక్షించాలని కోరుతున్నారు.

దళితుల పట్ల ప్రభుత్వం వివక్ష



మాట్లాడుతున్న టీఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్

నవతెలంగాణ-గోదావరిఖని:

ఎంతోమంది సినీ ప్రముఖులకు అధికారుల లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించిన తెలంగాణ ప్రభుత్వానికి సాయిచంద్ కూడా అదే గౌరవం ఇవ్వాలని ఆలోచన రాకపోవడం అహంకారాని నిదర్శనమని తెలంగాణ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్ విమర్శించారు. తెలంగాణ మంత్రి స్థాయి నాయకుడు, ఉద్యమకారుడు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయి చందు దహన సంస్కారాలలో జరిగిన అవమానంపై తెలంగాణ లేబర్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం గోదావరిఖని మేదర్ బస్తీలోని పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేశారు. నియోజకవర్గ అధ్యక్షులు అల్లప్ప తిరుపతి అధ్యక్షతన జరిగిన ఈసమావేశంలో నాయకులు జి.అఖిల్ వర్మ, భాజా వెంకటేష్, కన్నం భాను చందర్, చిట్యాల మోహన్ రెడ్డి, చెరుకు పైడి, పొన్నం రజిత, గోగుల రమాదేవి, ప్రణీత రెడ్డి, రాజేందర్, మోహన్ రవు తదితరులున్నారు.

ఇచ్చిన మాట ప్రకారం మెరుగైన వేజ్‌బోర్డు, అలవెన్సులు సాధించాం

బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్తకాపు లక్ష్మారెడ్డి



మాట్లాడుతున్న బిఎంఎస్ జాతీయ నేత కొత్తకాపు లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-గోదావరిఖని:

దేశవ్యాప్త బొగ్గు గని కార్మికులకు మెరుగైన వేజ్ బోర్డు, అలవెన్సులు సాధించడానికి కృషి చేస్తామని, ఇచ్చిన మాట ప్రకారం అహర్నిషలు శ్రమించి, సంచాలనత్మకమైన ఒప్పందాన్ని కుదిర్చామని బొగ్గు పరిశ్రమల ఇన్‌ఛార్జి, జేబిసిసిఐ సభ్యులు, బిఎంఎస్ జాతీయ నాయకులు కొత్త కాపు లక్ష్మారెడ్డి అన్నారు. 20, మే 2023న కోల్‌కత్తాలో కార్మికుల ఆత్మ గౌరవాన్ని గౌరవించి, మనోధైర్యాన్ని నింపి సాధించిన ఒప్పందమే సంచలనాత్మకమైన ఒప్పందమని అన్నారు. బొగ్గు గనుల శాఖ మంత్రి ప్రహ్లాద జోషిని మెప్పించి, ఒప్పించి బొగ్గుగని కార్మికుల పక్షాన యాజమాన్యాలపై ఎత్తుకు పైఎత్తు వేసి, అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని క్రియాశీల పాత్ర పోషించామని అన్నారు.

ఘనంగా శాఖంబరి ఉత్సవాలు



బోనాలతో వెళ్తున్న జిఎంల సతీమణులు

నవతెలంగాణ-గోదావరిఖని:

సింగరేణి అధికారుల నివాసం బంగ్లాస్ ఏరియా నెలకొని ఉన్న శ్రీ దుర్గదేవి అమ్మవారి ఆలయం ఆషాఢ శుద్ధ పౌర్ణమి సందర్భంగా వివిధ కూరగాయలు, పండ్లు, ఆకుకూరలతో అమ్మవారిని, ఆలయాన్ని అలంకరించి శాఖంబరి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా సమితి అధ్యక్షురాలు చింతల లక్ష్మి శ్రీనివాస్ హాజరు కాగా, పలువురు పజిఎంల సతీమణులు, ఆలయ కమిటీ సభ్యులు బోనాలు ఎత్తుకొని ప్రదర్శనగా, వెళ్లి అమ్మవారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

నవతెలంగాణ -మెట్‌పల్లి

మెట్‌పల్లి మున్సిపాలిటీలోని కళనగర్ పదో వార్డులో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ అధికారులు పరిశీలించారు. సీసీ రోడ్డు పనులను నాణ్యతతో వేయాలని సూచించారు. కాలనీ వాసులు రోడ్డు వేసేకంటే ముందే నల్లా, డ్రెయినేజీ తదితర పనులను సరిచేసుకోవాపని కోరారు. అధికారులు, కాంట్రాక్టర్ గంగారెడ్డి. వైస్ చైర్మెన్ చంద్రశేఖర్ రావు పాల్గొన్నారు.



అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వాలి

- ఇందిరమ్మ ప్లాట్లకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలి
- ప్రజాసంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో సిరిసిల్ల కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఏఓ గంగయ్యకు వినతిపత్రం అందజేత



నవతెలంగాణ - సిరిసిల్ల

అర్హులందరికి ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అందించాలని, 120 గజాల స్థలం కేటాయించి పట్టా ఇచ్చి ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలని. అసంపూర్ణంగా నిర్మాణమై ఉన్న ఇందిరమ్మ ప్లాట్లకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి, వీర్నపల్లి మండల ఎంపీటీసీ మల్లారపు అరుణ్ కుమార్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9సంవత్సరాలు దాటినా నిరుపేదలకు ఇచ్చిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల హామీని ఇప్పటి అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. జిల్లాలో దాదాపు 76 వేల మంది డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకుంటే జిల్లాకు మొదటి విడతగా దాదాపు 6800 ఇండ్లను మాత్రమే కేటాయించారని అన్నారు. అందులో ఇప్పటివరకు సగం ఇండ్లు కూడా నిర్మాణం పూర్తి చేయలేదని విమర్శించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం తీసుకువచ్చి దేశంలో ఇల్లు లేని నిరుపేదలందరికి 2022 డిసెంబర్ వరకే ఇల్లు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పటివరకు జిల్లాలో ఏ ఒక్కరికి కూడా ఆ పథకాన్ని వర్తింపజేసిన దాఖలాలు లేవన్నారు. జిల్లాలో అత్యధిక మంది కార్మిక వర్గ ప్రజలు జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. రోజువారీగా కూలి పని చేస్తెనే పూటగడిచే పరిస్థితులలో ఏండ్ల తరబడి ఇంటి అద్దెలు చెల్లించలేక ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్లు వస్తాయని ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారని.. ఇప్పటికైనా ప్రభుత్వం జిల్లాలో నిర్మాణం పూర్తి చేసిన ఇండ్లను పంపిణీ చేయాలని డిమాండ్ చేసారు. నిర్మాణం పూర్తికాని వాటన్నింటినీ యుద్ధ ప్రాతిపాదికన నిర్మించి అర్హులైన వారికి అందించాలన్నారు. అదేవిధంగా జిల్లాలో సమగ్ర సర్వే చేపట్టి అర్హులైన ఇల్లు లేని నిరుపేదలను పూర్తిస్థాయిలో ఎంపిక చేసి వారందరికీ 120 గజాల ప్రభుత్వ స్థలాన్ని కేటాయించి, పట్టా ఇచ్చి, ఇంటి నిర్మాణానికి 5లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య ప్రకటించిన గృహలక్ష్మి పథకాన్ని ఇందిరమ్మ ప్లాట్లకు మొదటి ప్రాధాన్యతగా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పేదలకు ఇండ్ల సాధనకోసం రాబోయే రోజుల్లో ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో జిల్లాలో ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆక్రమించి ఇల్లు లేని నిరుపేదలందరితో గుడిసెలు వేయించి వారందరికీ న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ గంగయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎగమంటి ఎల్లారెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు రామంచ అశోక్, కార్యదర్శి ముక్తికాంత్ అశోక్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిలుక బాబు, కార్యదర్శి గన్నేరం నర్సయ్య, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎరవెల్లి నాగరాజు, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సూరం పద్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మంద అనిల్, గురజాల శ్రీధర్, మోర అజయ్, ఎలిగేటి రాజశేఖర్, సావనపెల్లి రాములు, సురేష్, రూప, రాకేష్, మనోజ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.



ఏఓకు వినతిపత్రం సమర్పిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

కిలోన్నర గంజాయి స్వాధీనం..

ముగ్గురు అరెస్ట్



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : కిలోన్నర గంజాయి స్వాధీనం చేకుని, విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్టు సిరిసిల్ల రూరల్ సీఐ ఉపేందర్ తెలిపారు. ఆయన కార్యాలయంలో సోమవారం వివరాలను వెల్లడించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ఎండి.అహ్మద్, ఏ.అహ్మద్ పాష, గడధస్ శివ ఏశ్రీకాంత్, తాళ్ళపల్లి ప్రణయ్ సోమవారం తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామ శివారులో రామాలయం గుడి వద్ద గంజాయి అమ్ముతున్నారని సమాచారం మేరకు తంగళ్ళపల్లి ఎస్ఐ లక్ష్మారెడ్డి తన సిబ్బందితో కలసి వెళ్లి తనిఖీ చేసినట్లు తెలిపారు. వారి వద్ద 1కేజీ 470 గ్రాముల గంజాయి దొరికినట్లు ఆయన వెల్లడించారు. నాందేడ్‌లోని గుర్తు తెలియని వ్యక్తుల వద్ద కొనుగోలు చేసి జిల్లాకి తీసుకువచ్చి అమ్ముతున్నామని తెలిపినట్టు వివరించారు. ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు. వారిని పట్టుకున్న ఎస్ఐ లక్ష్మారెడ్డి, పోలీస్ సిబ్బంది నరేందర్, కార్తీక్, తిరుపతి, శ్రీనివాస్‌ను సీఐ అభినందించారు.

కల్లు తాగించి పుస్తెలతాడు చోరీ..

నవతెలంగాణ - ముస్తాబాద్ : కల్లు తాగించి ఓ మహిళ నుంచి మూడు తులాల పుస్తెలతాడును మరో మహిళ చోరీ చేసింది. పోలీసులు, బాధితురాలి కథనం మేరకు.. మండలంలోని పోతుగల్ గ్రామానికి చెందిన మరిపెల్లి నరసవ్వ సోమవారం రైతుబంధు డబ్బులు బ్యాంకు ఖాతాల పడినవా లేవా తెలుసుకోవడం కోసం ముస్తాబాద్‌లో ఉన్న బ్యాంకుకు వస్తుంది. నరసవ్వకు దాహం కావడంతో రాజీవ్ గాంధీ చౌక్‌లో ఓ ఇంటిలో మంచి నీళ్ల అడిగి తాగుతుంది. ఈ క్రమంలో ఓ మహిళ ఆ నరసవ్వను పలకరించి మాటామాట కలిపి కల్లు తాగుదాం అంటూ తీసుకెళ్లింది. కల్లు తాగించి మెడలోని మూడు తులాల బంగారు పుస్తెలతాడు ఎత్తుకెళ్లింది. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వారు తెలిపారు.



వివరాలు తెలుసుకుంటున్న పోలీసులు



కుక్కల దాడిలో 50 గొర్రెల మృతి

నవతెలంగాణ - గంభీరావుపేట : గంభీరావుపేట మండల కేంద్రంలో కుక్కల దాడిలో 50గొర్రెలు మృతిచెందాయి. గ్రామానికి చెందిన అంబటి మల్లయ్య అనే గొర్రెల కాపరికి చెందిన గొర్రెలు పాకలో ఉండగా కుక్కలు దాడిచేశాయి. విషయం తెలుసుకున్న యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్ సోమవారం పరిశీలించి బాధితుడిని పరామర్శించారు. ప్రభుత్వ పరంగా అంబటి మల్లయ్యను ఆదుకోవాలని షీప్ అండ్ గోట్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజు యాదవ్‌తో ఫోన్‌లో మాట్లాడి కోరారు. పశువైద్య అధికారి పంచనామా చేశారు. యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు ఆసరి బాలరాజు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు ఏటి యాదవ్, ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్ పాల్గొన్నారు.

చిన్నారి గుండె ఆపరేషన్‌కు రూ.50వేలు అందించిన బైరా దేవ్‌యాదవ్

నవతెలంగాణ - వేములవాడ రూరల్



గుండె, ఊపిరితిత్తుల సమస్యతో బాధపడుతూ హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ఆవునూరి ప్రశాంత్-నీలిమ దంపతుల 4నెలల చిన్నారి ఆపరేషన్‌కు కథలాపూర్ మండలం చింతకుంట గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, 'చిటికెస్తే పోయే ప్రాణం' చిత్ర నిర్మాత బైరా దేవ్ యాదవ్ రూ.50వేల ఆర్థిక సాయం అందించాడు. సోషల్ మీడియా వైరల్ అవుతున్న చిన్నారి ఆరోగ్య పరిస్థితిపై సమాచారం తెలుసుకుని చలించిపోయిన ఆయన బాధిత చిన్నారి ఆపరేషన్ నిమిత్తం తనవంతు సహాయంగా 50 వేల రూపాయలను పంపించి గొప్ప మనసు చాటుకున్నాడు. ఇప్పటికే కథలాపూర్ మండలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన బైరదేవ్ యాదవ్ చిన్నారి ఆపరేషన్ నిమిత్తం డబ్బులు పంపడంపై చిన్నారి కుటుంబ సభ్యులతో పాటు స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో చిన్నారికి సహాయం చేసేవారు 9505081745 ఫోన్ నెంబర్‌కు ఫోన్‌పే, గూగుల్ పే నెంబర్ కు డబ్బులు పంపించి సహాయం అందించాలని కోరారు.

సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

ఎంపీపీ పడిగల మానస



నవతెలంగాణ - తంగళ్ళపల్లి : సబ్బండ వర్గాల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ పడిగల మానస అన్నారు. తంగళ్ళపల్లి మండల కేంద్రంలో బీసీలకు రూ.లక్ష సాయం ద్వారా లబ్దిదారుడు ఏర్పాటుచేసిన కార్పెంటరి వర్క్‌షాప్ ను సోమవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ అందరి సంక్షేమ కోసం పనిచేస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలు ఎల్లవేళలా అండగా నిలవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ అంకారపు అనితరవీందర్, ఎంపీటీసీ కోడి అంతయ్య, బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాఘవేంద్ర, సిరిసిల్ల ప్యాక్స్ వైస్ చైర్మెన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, ఉపసర్పంచ్ పెద్దూరి తిరుపతి, జాగృతి మండల అధ్యక్షుడు కందుకూరి రామగౌడ్, వార్డు సభ్యుడు రెడ్డి పరశు రాములు, మైనార్టీ నాయకులు ఎండి.హమీద్, షేక్ అబూబకర్, నాయకులు విశ్వనాథ రమేష్, మచ్చ శ్రీనివాస్, విశ్వనాథుల మారుతి పాల్గొన్నారు.

జీపీ కార్మికుల సమ్మె నోటీసు అందజేత

నవతెలంగాణ - సైదాపూర్

తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో జులై 6నుంచి చేపట్టే రాష్ట్రవ్యాప్త నిరవధిక సమ్మె నోటీసును సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవోకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ కదిరే రమేష్, కరీంనగర్ జిల్లా ఎంపీడబ్ల్యూ ఉపాధ్యక్షుడు జంగ చంద్రయ్య, మండల అధ్యక్షుడు మొలుగురి ప్రేమ్‌కుమార్, గ్రామ పంచాయతీ సిబ్బంది రాజు, స్వరూప, సమ్మయ్య ఉన్నారు.

రాగంపేటలో ఘనంగా పెద్దమ్మ బోనాలు



నవతెలంగాణ - చొప్పదండి

మండలంలోని రాగంపేట గ్రామంలో సోమవారం పెద్దమ్మ బోనాల వేడుక ఘనంగా నిర్వహించారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పాల్గొని పెద్దమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేను సర్పంచ్ మామిడి లతారాజేష్ ఆధ్వర్యంలో ముదిరాజ్ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మెన్‌లు వెల్మ మల్లారెడ్డి, తిరుపతిరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రాజశేఖర్, సర్పంచ్ విద్యాసాగర్‌రెడ్డి, కుందేళ్ళ బాలకిషన్, కళ్లెం రవీందర్‌రెడ్డి, రాజయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడికి ఎమ్మెల్యే నివాళి



నవతెలంగాణ - శంకరపట్నం

శంకరపట్నం మండలం అంబాలాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తుమ్మేటి అనంతరెడ్డి మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సోమవారం గ్రామంలో అనంతరెడ్డి మృతదేహానికి నివాళులర్పిస్తూ, పుష్పాంజలి ఘటించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఎమ్మెల్యేతో పాటుగా జెడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాసరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పల్లె సంజీవరెడ్డి, మాజీ ఎంపిటిసి మమ్మద్ రహీముద్దీన్, ఎంపిటిసి గాండ్ల తిరుపతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మైపాల్, సర్పంచ్ ముంజ వసంతంవెంకటేశం, ఉపసర్పంచ్ మడ్డి రవి, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు రాజు, కుమారస్వామి, తదితరులు ఉన్నారు.

5, 6న క్రీడా పాఠశాలల ఎంపిక పోటీలు

నవతెలంగాణ - శంకరపట్నం

క్రీడా పాఠశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి 4, 5వ తరగతుల ప్రవేశానికి ఈ నెల 5, 6తేదీల్లో మెట్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో ఎంపిక పోటీలు నిర్వహించనున్నట్టు ఎంఈఓ కే.వెంకటనరసింహారెడ్డి, మండల సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు శోభారాణి, టీ.హరికిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రీడా పాఠశాలలో ప్రవేశానికి ఎంపిక పోటీలకు నాలుగో తరగతి చదువుతూ 1-9- 2014 నుంచి 31-8 -2015 మధ్య జన్మించిన వారు, 5వ తరగతి చదువుతూ 1-9-2013 నుండి 31-8-2014 మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. పూర్తి వివరాల కోసం సం వ్యాయమ ఉపాధ్యాయుడు పి.రమేష్‌ను 9676859192 ఫోన్‌నెంబర్ ద్వారా సంప్రదించాలని ఎంఈఓ సూచించారు.

జనహిత కార్యక్రమం

నవతెలంగాణ - వీర్నపల్లి

వీర్నపల్లి మండలం తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం జనహిత కార్యక్రమం సోమవారం నిర్వహించారు. రెవెన్యూకు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చిందని తహసీల్దార్ తెలిపారు. ఉపతహసీల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ఐ ప్రవీణ్, అధికారులు ఉన్నారు.

'అనుమతులు లేని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి'

నవతెలంగాణ - సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాలలను నడిపిస్తున్న కార్పొరేట్ సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా విద్యాధికారి రమేష్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అంగూరి రంజిత్ మాట్లాడుతూ జిల్లాలో కొన్ని కార్పొరేటు, ప్రయివేటు పాఠశాలలు ఎలాంటి అనుమతులు లేకుండా, నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి ఇష్టారాజ్యంగా అధిక ఫీజులకు దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. కొన్ని పాఠశాలల దుకాణాలను తలపించేలా ఉన్నాయని, విద్యార్థులకు టై, బెల్ట్ పుస్తకాలు, బ్యాగ్స్, స్టేషనరీ సామాను మొత్తం పాఠశాలల్లోనే అమ్ముతున్నారని ఆరోపించారు. నారాయణ, చైతన్య కార్పొరేట్ పాఠశాలలైతే ఎలాంటి అనుమతులు లేకుండానే అడ్మిషన్స్ చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులతో దోపిడీకి పాల్పడుతున్నారని అన్నారు. నిబంధనలు పాటించని పాఠశాలలను సీజ్ చేసి, యజమాన్యాలపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసారు.



అదేవిధంగా జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు సంటి, ప్రసాద్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

వర్షాలు కురువాలని శివాలయంలో పూజలు



నవతెలంగాణ - వీణవంక

వర్షాలు కురవాలని మండలంలోని నర్సింగాపూర్ గ్రామస్తులు సోమవారం శివాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ గంగాడి సౌజన్యతిరుపతిరెడ్డితో పాటు లింగానికి అభిషేకాలు చేశారు.

వర్షాల కోసం ప్రత్యేక పూజలు

నవతెలంగాణ - జమ్మికుంట

వర్షాల కోసం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోతుకులగూడెం గ్రామంలో 9వ వార్డు కౌన్సిలర్ పొన్నగంటి రాము ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలోని ఇంటికొక మహిళ బిందెలతో నీటిని తమ గ్రామంలోని గ్రామ దేవతలను కడిగి ప్రత్యేక ప్రార్థనలు పూజలు చేశారు. పోచమ్మ, దుర్గమ్మ గుడిలో మహిళలు మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామంలో కప్పతల్లి ఆట చిన్నారులు ఆడారు.

'టీడీపీ హయాంలోనే అభివృద్ధి'

నవతెలంగాణ - వీర్నపల్లి

టీడీపీ హయంలోనే అభివృద్ధి జరిగిందని ఆ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి అవునూరి దయాకర్‌రావు అన్నారు. వీర్నపల్లి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా పెడతనపల్లి రాములు, ఉపాధ్యక్షులుగా నక్క చిన్నకాశిరామ్, గొల్లపల్లి రాజం, నీరటి స్వామి, ప్రధాన కార్యదర్శిగా అబ్బనవేని ఆశయ్య, కార్యనిర్వాక కార్యదర్శులుగా పొత్తూరి చిన్నరాజం, మామిండ్ల అంజయ్య, అధికార ప్రతినిధిగా సలేంద్రి లింబాద్రి, కోశాధికారిగా అన్నారం జనార్ధన్, కార్యదర్శులుగా దాసరపు నారాయణ, అన్నారం శ్రీనివాస్ ఎన్నికయ్యారు. తెలుగు యువత మండల అధ్యక్షుడిగా బరిగెల కృష్ణ, ప్రధాన కార్యదర్శిగా బూర్ల రాజంను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు తీగల శేఖర్‌గౌడ్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడు చెట్కూరి నారాయణగౌడ్, నాయకులు మాలోతు సూర్యనాయక్, మోతే రాజిరెడ్డి, శ్యాగ ప్రశాంత్, నర్సింగం, అంజయ్య, రాజాం, దేవయ్య పాల్గొన్నారు.

ఆమోదం లేని పాఠశాలను మూసివేయాలని వినతి

నవతెలంగాణ-కరీంనగర్

కరీంనగర్ కిసాన్ నగర్‌లోని అల్ఫోర్స్ విద్యా భారతి పేరుతో ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రభుత్వ అనుమతి లేకున్నా కొనసాగిస్తున్నారని ప్రజావాణిలో జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ గరీమా అగర్వాల్‌కి కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్, నగర కార్యదర్శి గాజుల కనకరాజు ఫిర్యాదు చేశారు. ఆ పాఠశాలను వెంటనే మూసివేయాలని కోరారు. ఈ మేరకు ఇన్‌చార్జి కలెక్టర్ జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశాలు ఇచ్చి తక్షణమే విచారించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఇన్నోవేషన్ అవార్డు అందుకున్న పారమిత అధ్యాపకులు

నవతెలంగాణ-కరీంనగర్

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ నుంచి పారమిత అధ్యాపకులు ఇన్నోవేషన్ అంబాసిడర్ అవార్డు అందుకున్నారు. నగరంలోని స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పని చేస్తున్న లలిత మోహన్ సాహుకు విద్యా మంత్రిత్వ శాఖ నుంచి ఇన్నోవేషన్ అంబాసిడర్ అవార్డు అందుకున్నారు. విద్యా మంత్రిత్వ శాఖ, ఏఐసీటీఈ ఆధ్వర్యంలో వారోత్సవ వేడుకలు నిర్వహించబడ్డాయి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) గౌహతి జూన్ 26న చీఫ్ విద్యా మంత్రిత్వ శాఖ నుంచి ఆవిష్కరణ అధికారులు అంకుష్ ప్రకాష్ శర్మ, ఉద్యన్ సింగ్‌తో పాటు ముఖ్య అతిథి డాక్టర్ దీపక్ శర్మ లు సాహును ఇన్నోవేషన్ అంబాసిడర్ సర్టిఫికేట్, మెమెంటో లతో సత్కరించారు. ప్రత్యేక ఐడీ-ఎస్ఐఏ2021128466 తో బ్యాడ్జ్ ప్రధానం చేశారు. ఈ గౌరవం ఇన్నోవేషన్ రంగంలో తన విలువైన సహకారం అందించినందుకు ఈ అవార్డు లభించిందని పాఠశాల డైరెక్టర్ అనూకర్ రావు తెలిపారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ ఆధ్వర్యంలో 5 రోజుల శిక్షణ సాగింది.

వేములవాడలో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నవతెలంగాణ - వేములవాడ

గురు పౌర్ణమి సందర్భంగా సోమవారం వేములవాడ పట్టణంలోని మార్కండేయనగర్, తిప్పపూర్, అయ్యప్ప గుడి, రూరల్ మండలంలోని హన్మాజీపేట సాయి బాబా ఆలయాల్లో ప్రజలు ప్రత్యేక పూజలు చేశారు. మార్కండేయ నగర్ సాయిబాబా ఆలయంలో భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చల్మెడ లక్ష్మీనరసింహారావు పాల్గొన్నారు. దర్శించుకున్న వారిలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, కౌన్సిలర్ నిమ్మశెట్టి విజయ్, వేములవాడ డిఎస్పి కె. నాగేంద్రచారి, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడిగా అనవేని రవి

నవతెలంగాణ - ఎల్లారెడ్డిపేట

కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షుడిగా అనవేని రవిని నియమించినట్లు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కూస రవీందర్ సోమవారం తెలిపారు. మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియామకపత్రం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా రవిని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య అభినందించారు. కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు కనకయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్‌గౌస్, కార్యదర్శులు లింగంగౌడ్, గిరిధర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు మర్రి శ్రీనివాసరెడ్డి, నాయకులు చెన్నిబాబు, గంట బుచ్చాగౌడ్, బాలు యాదవ్, ఎండి.ఇమామ్, తిరుపతిరెడ్డి, శెట్టిపల్లి బాలయ్య, తిరుపతిగౌడ్, లక్ష్మీనరసయ్య పాల్గొన్నారు.